క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గీతా పారాయణం



గీతాపారాయణం చేస్తున్న భక్తులు

గంగాధరనెల్లూరు: జీడీనెల్లూరు ఎగవూరు గ్రామ శ్రీసీతారాముల భజన మందిరంలో ఆదివారం గీతాపారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కలిశస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గీతా పారాయణం చేపట్టారు. అనంతరం హోమం చేపట్టారు. భక్తులు హోమంలో పూజా సా మగ్రి వేసి మొక్కులు తీర్చు కున్నారు, మధ్యా హ్నం అన్నదానం చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సం ఖ్యలో భక్తులు విచ్చేశారు.

నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు

భజన మందిరంలో వైకుంఠ ఏకాదశి వేడుక లను సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీసీతారాముల చిత్ర పటాన్ని పుష్పపల్లకిలో మేళతాళాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించను న్నట్లు పేర్కొనారు.

అన్నదానం

పెనుమూరు(కార్వేటినగరం) : మాజీ ఎంపీ, రావూరి ఇంజినీరింగ్ కళాశాల అధినేత రావూరి వెంకటస్వామి ఆధ్వర్యంలో పులిగుంట వద్ద వెలసి ఉన్న శ్రీపులిగుంటేశ్వరస్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సం ఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. సుమా రు 2వేల మందికి అన్నదానం చేశారు.

గాండ్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కార్వేటినగరం: గాండ్ల సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.మోహన్ శెట్టి ఆధ్వర్యంలో శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయ అధ్యక్షుడు కే.కేశవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గాండ్ల సా మాజిక వర్గం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. సంఘం సెక్రటరీ రమే ష్, బాలకృష్ణశెట్టి, బాలాజీ,మధు,గురునాథం, మొగిలిశెట్టి, కృష్ణమూర్తి, తిరుమలేశం, నరసిం హులు, పలువురు పాల్గొన్నారు.

నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

పుత్తూరు రూరల్: మండల పరిధిలోని గొల్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం భారతి ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఇదే పాఠశాలలో ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. అండర్-17 బాలుర విభాగంలో పవన్, ప్రశాంత్, నవీన్, బాలికల విభాగంలో దీపిక, మౌనిక, లోచిని, అండర్-14 బాలుర విభాగంలో రాజా, వరుణ్, బాలిక విభాగంలో ఉదయశ్రీ, ఆర్తి, మౌనిక ఎంపికై నట్లు తెలిపారు. ఎంపికై న క్రీడాకారులు ఈనెల 11వ తేదీ నుంచి 13 వరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఎంపికై న క్రీడాకారులను పీడీ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

వైఎస్సార్‌సీపీ నేత రామచంద్రనాయుడు మృతి

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకం డ్రిగ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీని యర్ నేత రామచంద్రనాయుడు అనారో గ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మూడు దశాబ్దాలుగా మండల రాజకీ యాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన మృతదేహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీ నర్ అరణి విద్యానాథరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ మునిరా జా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్ : వైఎస్సార్‌టీఎఫ్ ఆధ్వ ర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యావ్యవస్థలో పెనుమా ర్పులు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల మునిశారద, ప్రధాన కార్యదర్శి వై.సుబ్రమణ్యం, కోశాధికారి బాబూలాల్, నరసయ్య పాల్గొన్నారు.

పుత్తూరు : 14వ వార్డులో పింఛన్లు అందజేస్తున్న వైస్ చైర్మన్ జయప్రకాష్



పుత్తూరు : పింఛన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ గుణశేఖర్



పుత్తూరు : పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి



నగరి : పెన్షన్, స్వీటు అందిస్తున్న వైస్ ఎంపీపీ కన్నియప్ప



కొత్త ఏడాదిలో జగనన్న పింఛన్ల పండగ

- నగరి నియోజకవర్గంలో పింఛన్‌దారుల సంఖ్య 23,279
- లబ్ధి పొందుతున్న మొత్తం రూ.6.34 కోట్లు

నగరి: మున్సిపల్, మండల పరిధిలో నూతన సంవ త్సర సందడి పెన్షన్ అందించే ప్రాంతాల్లోనే కనిపిం చింది. రూ.2500 నుంచి రూ.2750కి పెంచి ఇచ్చే పెన్షన్లు కావడంతో ఇది ప్రత్యేకతను సంతరించుకుం ది. ఆయా వార్డుల్లో చైర్మన్, వైస్‌చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ పరిధి చింతల పట్టెడ ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం లబ్ధిదారులకు నూతన పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో 23, 279 మంది లబ్ధిదారులు రూ.6.34 కోట్లు లబ్ధిపొందు తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో 7795 పెన్షన్లు ఉండగా ఐదువేలకు పైగా పెన్షన్లను నూతన సంవ త్సరం రోజునే పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ము న్సిపల్ పరిధి 4వ వార్డుల్లో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, 5వ వార్డుల్లో దయానిధి, 3వ వార్డుల్లో మునికృష్ణారెడ్డి వలంటీర్‌తో పాటు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు.

పెన్షన్‌తో పాటు స్వీట్లు

మండలంలోని తడుకుపేట పంచాయతీ సుంద రమ్మ కండ్రిగ, తడుకు, ఎస్టీ కాలనీలోని లబ్ధిదారు లకు వైస్ ఎంపీపీ కనియప్ప పింఛన్లతోపాటు స్వీట్లు కూడా అందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాటపై నిలబడుతూ పెన్షన్లను పెంచి అందిస్తున్నారని ఆ పెన్షన్లతో పాటు నూతన సంవ త్సర కానుకగా స్వీట్లు కూడా పంచిపెడుతున్నానని వైస్ ఎంపీపీ అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్న

పుత్తూరు రూరల్: ఆంగ్ల నూతన సంవత్సరాది కానుకగా పెంచిన పింఛన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించారని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి పేర్కొన్నారు. ఆదివారం 1వ తేదీనే స్థానిక సత్యనారాయణ కాలనీ సచివాల యంలో రూ.2,750 వంతున పింఛన్లను లబ్ధిదారు లకు కమిషనర్ కెవెల్‌ఎన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఓ.రాజేశ్వరితో కలిసి ఆయన అందజేశారు. ఈ సం దర్భంగా హరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఇప్పటి వరకు అందజేస్తున్న రూ.2,500ను 2023 జనవరి 1 నుంచి రూ.2,750గా అందిస్తున్నట్లు వివరించారు.



నగరి : పింఛన్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ఇస్తున్న ఘనత సీఎం జగనన్నకు మాత్రమే దక్కు తుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు డి.శంకర్ 8వ వార్డులో, డి.జయప్రకాష్ 14వ వార్డులో పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. మున్సిపాలిటి 1వ వార్డు పల్లూరు సచివాలయంలో కౌన్సిలర్ సి.గుణశే ఖర్ పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. 2వ వార్డులో కౌన్సిలర్ ఎస్.హేమలత, 6వ వార్డులో నవనీత, పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లెలో వైస్ ఎంపీపీ కె.మునస్వామిరెడ్డి రూ.2,750 పింఛన్లను అందజేశారు.

హామీ నేరవేర్చిన సీఎం జగనన్న

పాలసముద్రం : పెద్ద పండుగకు ముందే అవ్వా, తాతలకు, వితంతులు సంబరం చేసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నేరవేస్తు పింఛన్ మొత్తం పెంచారని ఎం పీపీ ఎస్.శ్యామల, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ తెలిపారు. శ్రీకావేరిరాజపురంలో వారు పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో 3699 మంది లబ్ధిదా రులకు పింఛన్లు ఇస్తుండగా, జనవరి నెలకు కొత్తగా 92మందికి పింఛన్‌మంజూరు అయినట్లు తెలిపారు.



నగరి : 5వ వార్డులో పింఛన్ అందిస్తున్న కౌన్సిలర్ దయానిధి



పాలసముద్రంలో..

సంక్షేమ నామ సంవత్సరం

శ్రీరంగరాజపురం : ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ నామ సం వత్సరంగా మార్చారని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి అన్నారు. మండలంలోని కోట ర్లపల్లె గ్రామం వద్ద ఆదివారం లబ్ధిదారులు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. జగనన్న ఎన్నికల హామీల ప్రకారం ఏడాదికి రూ. 250 పెం చుతు గరిష్ఠంగా 3000 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని. ఆమాట ప్రకారం జనవరి నుంచి పెం చిన పింఛన్‌ను రూ.2,750గా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వం చేతల ప్రభు త్వమని మరొకసారి నిరూపించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్లు అర్హులకు అందేవి కావని పేర్కొన్నారు. అనంతరం శ్రీఆంజనే యస్వామి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదానం చేశారు. డీసీబీబీ డైరె క్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, సర్పంచ్ డిల్లయ్య, మాజీ సర్పంచ్ విజయబాబు, నాయకులు కోటిరెడ్డి బాబు, చంద్ర నాయుడు, కాళప్ప, మణి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సార్‌పురం : పింఛన్లు అందజేస్తున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి

ఏడాదంతా ఆనందాలు నిండాలని..

జీడీనెల్లూరు: ప్రత్యేక అలంకరణలో శ్రీఅంకాళపరమేశ్వరి



నగరి, గంగాధరనెల్లూరు నియోజకవ ర్గాల్లో ఆదివారం ఆంగ్ల నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొని ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేసుకు న్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయా లకు భక్తులు పోటెత్తారు. ఈ ఏడాది అన్ని విధాలా శుభాలు కలిగేలా ఆశీర్వ దించు స్వామి అంటూ ప్రార్థించారు. భక్తుల రద్దీకి తగినట్లు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయాలను విద్యు దీపాలతో సుందరంగా అలంకరించారు.



పాలసముద్రం : బాలగురునాథీశ్వరస్వామి ఆలయంలో



వడమాలపేట : అప్పలాయగుంటలో..

నగరి : పట్టణంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీకరియమాణిక్యస్వామి ఆలయంలో వేకువజా మున 3 గంటల నుంచే భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయం వద్ద ప్రత్యేకంగా టీటీడీ నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, అగరబ త్తులు విక్రయించారు. ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేశారు. రాజీవ్ నగర్ కొండపై ఉన్న శ్రీషిర్డీ సాయి దివ్యాధామంలో భక్తుల సందడి కనిపించింది. నడక, వాహన మార్గాల్లో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి బాబాను దర్శించుకున్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సాయినాథుని ప్రత్యేకంగా అలంకరించారు. దీప హారతి, కాగడ హారతి పూజలు వైభవంగా నిర్వ హించారు. ఉదయం 5 గంటల నుంచే ప్రధాన ఆలయం, ధ్యాన మందిరంలతో పాటు పరివార దేవతలైన విఘ్నేశ్వర స్వామి, గాయత్రీ దేవి, దక్షి ణామూర్తి, సుబ్రమణ్యస్వామి ఉపాలయాలు భక్తు లతో నిండాయి. టీటీడీ ఆధీనంలోని బుగ్గ శ్రీకా శివిశ్వేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. నగరి దేశమ్మ దేవాలయం, ఓంశక్తి ఆలయం, వీరాంజ నేయ స్వామి ఆలయం, గుండ్రాజుకుప్పం హను మతేశ్వర క్షేత్రం భక్తులతో కిక్కిరిశాయి.

అప్పలాయగుంటలో భక్తుల తాకిడి

వడమాలపేట : మండల పరిధిలో అప్పలాయ గుంటలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడీ ఎక్కువైంది. వేకువ జాము నుంచే తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా స్వామివారి దర్శనానికి అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసినట్లు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

ఆలయంలో వైకుంఠ శోభ

అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశిని వైభ వంగా నిర్వహించనున్నారు. ఆలయాన్ని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వైకుం ఠ శోభతో కళకళలాడుతోంది. విద్యుత్ కాంతులతో విరాజిల్లుతుంది. వేకువజాము నుంచే భక్తుల దర్శ నానికి అనుమతిస్తామని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ తెలిపారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

కార్వేటినగరం: మండల కేంద్రంలో టీటీడీ అను బంధంలో ఉన్న ప్రసిద్ధ శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, బాలాజీ నగర్‌లోని శ్రీషిర్డీ సాయినా థుని ఆలయం, స్కంధ పుష్కరిణి వద్ద వెలసి ఉన్న శ్రీరాజరాజేశ్వరీదేవి, బంగారమ్మ ఆలయం, సు రేంద్రనగరంలోని వరద వేంకటేశ్వరస్వామి ఆల యాలకు భక్తులు పోటెత్తారు. శ్రీవేణుగోపాల స్వామివారిని ఆలయంలో వేకువజామునే ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో పాటు స్వామివారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరం గా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. సురేంద్ర నగరం వరద వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో సందడిగా కనిపించింది.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు: మండలంలో నూతన సంవ త్సరాది వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. అధికారులు ఉన్నతాధికారుల్ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇన్బనా థన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి కేక్ కత్తిరించి పంచిపెట్టారు. వేపంజేరిలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకర ణలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదా నం చేశారు. అలాగే అగరమంగళం సమీపం శ్రీగు ర్రప్ప అంకాళపరమేశ్వరి ఆలయంలో, గంగాధర నెల్లూరు శ్రీగంగాధరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెదురుకుప్పం : మండలంలో శనివారం అర్ధరాత్రి నుంచే ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ యువకులు గ్రామాల్లో టపాకాయలు కాల్చి సం దడి చేశారు. తెల్లవారు నుంచే ఆలయాలకు జనం పోటెత్తారు. పచ్చికాపల్లంలోని శ్రీవరసిద్ధి వినా యకస్వామి, శ్రీసీతా సమేత పట్టాభిరామాలయం , టీకేఎంపురం గ్రామంలోని శ్రీసాయిబాబా ఆల యం, చిన్నకొమరగుంటలో వెలసిన శ్రీపద్మావతి, ఆండాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డీఆర్ఎస్‌కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి పై ఉన్న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీ శ్వరస్వామి, చవటగుంట నందీశ్వరస్వామి ఆల యాల్లో ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. వెదురుకుప్పం ఎంపీపీ నాగరాణి ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు కేక్ కట్ చేసి సం బరాలు చేసుకున్నారు. జెడ్పీటీసీ సుకుమార్, మాంబేడు సర్పంచ్ కవితను గెలిగదొన యువత ఘనంగా సత్కరించింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, ఎంపీటీసీలు హరి, మునిచంద్రారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, నాయకులు నరేష్ రెడ్డి, దామోదరరెడ్డి పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: స్థానిక షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో వెలసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా కేఆర్‌పాలెం శ్రీమహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మఠవలం గ్రామం లోని శ్రీగోవర్ధనాధీశ్వరస్వామి ఆలయంలో అర్ధ రాత్రి దాటిన వెంటనే అభిషేకపూజలు, అలంకర ణల అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిం చారు. యువకులు కేక్ కట్ చేసి పంచారు. రాచ పాళ్యం గ్రామంలోని శ్రీబాలగురునాథీశ్వరస్వా మి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శిం చుకున్నారు. అన్నదానం చేశారు.



నగరి: ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు



కార్వేటినగరం : సాయిబాబాకు హారతి



వడమాలపేట : అప్పలాయగుంటలో వైకుంఠ ఏకాదశి ముస్తాబు

వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం



సంతాన సంపద వేంకటేశ్వరస్వామి ఆలయం

ఏర్పేడు: మండలంలోని వికృతమాల సంతాన సం పద వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం జరిగే వైకుంఠ ఏకాదశికి ఆదివారం ఆలయ ధర్మకర్త పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. ఆలయం నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు చలువ పందిళ్లు వేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, అరటి చెట్లు కట్టారు. ఆలయంలో బెంగ ళూరు, చెన్నై తదితర పట్టణాల నుంచి తెచ్చిన వివిధ రకాల పుష్పాలు, పండ్లు, కూరగాయలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలు, వైకుంఠ ద్వారాన్ని ఏర్పాటు చేశారు.

పళ్లికొండేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటప ల్లి పళ్లికొండేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ ఈఓ రామచంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు కార్తి కేయ గురుక్కుల్, అర్చకులు తీర్థ ప్రసాదాలు అం దజేశారు. డీఈఓ శేఖర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పాల పద్మనాభం, నాయకులు చెంగల్రాయరెడ్డి, కిరణ్ కుమార్, బాబు రెడ్డి, వజ్రవేల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని ఆదివారం పలువురు ప్రము ఖులు దర్శించుకున్నారు. వారిలో డిప్యూటీ సీఎం లు నారాయణస్వామి, ముత్యాలనాయుడు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అన్నా రాం బాబు, ఎల్లంపల్లి శ్రీనివాస్, మేడా మల్లికార్జున రెడ్డి, పెద్దారెడ్డి, వాసుపల్లి గణేష్, టీటీడీ మాజీ జేఈఓ శ్రీనివాసరాజు, తమిళనాడు మంత్రి ఆర్.గాంధీ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుచానూరు: పద్మావతి అమ్మవారిని ఆదివారం తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ వద్ది రాజు రవిచంద్ర దర్శించుకున్నారు.